ప్రతిపక్షం

www.prathipaksham.in

శుక్రవారం 17.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 207 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

కలకలం రేపిన విరాట్ 'పోస్ట్' 12

'ఇద్దరు పిల్లల' రూల్ ఔట్

వానకాలం సీజన్ లో పండించిన ధాన్యం కొనుగోలును పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాలలో వెంట వెంటనే జమ చేయాలని కూడా నిర్ణయించారు. రాష్ట్రంలో కొత్తగా మూడు అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

'స్థానిక' ఎన్నికల నుంచి ఎత్తివేత.. డిసెంబర్ 1 నుంచి ప్రజాపాలన వేడుకలు

- 42 శాతం బీసీ రిజర్వేషన్ పై విస్తృత చర్చ
- కోటా వచ్చేవరకు ప్రయత్నాలు కొనసాగుతాయి
- న్యాయ నిపుణులతో చర్చలు జరపాలి
- రెండు రోజులలోనే సీఎం రేవంత్ కు నివేదిక
- 5,500 కిలోమీటర్ల దాకా హ్యామ్ రోడ్ల నిర్మాణం
- 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ వేగవంతం
- తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- సచివాలయంలో రేవంత్ అధ్యక్షతన భేటీ
- కేబినెట్ భేటీ వివరాలను వెల్లడించిన 'పొంగులేటి'
- మంత్రివర్గ సమావేశానికి రాని కొండా సురేఖ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 16: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం నాడు సచివాలయంలో జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించారు. బీసీ రిజర్వేషన్ అంశంపైన కూడా విస్తృతంగా చర్చించారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. న్యాయ నిపుణుల సూచన మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. న్యాయ నిపుణుల అభిప్రాయాలతో రెండు రోజులలో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ అండ్ బీ పరిధిలోని హ్యామ్ రోడ్లకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 10,500 కోట్లతో నిర్మించే 5,500 కిలోమీటర్ల మేర హ్యామ్ రోడ్లకు ఆమోదం లభించింది. దీనికి సంబంధించిన టెండర్లను త్వరలో పిలవనున్నారు. కేబినెట్ భేటీ వివరాలను రెవెన్యూ మంత్రి

..:: మిగతా 2లో

రిజర్వేషన్లపై ప్రభుత్వానికి

చుక్కెదురు

విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

- స్పెషల్ లీవ్ పిటిషన్ కొట్టేసిన బెంచ్
- హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టీకరణ
- పాత 'కోటా'తో ఎన్నికలకు వెళ్లొచ్చని సూచన
- తదుపరి విచారణ చేపట్టాలని హైకోర్టుకు ఆదేశం
- ధర్మాసనం ముందు వాడీవేడిగా సాగిన వాదనలు
- కోటా పెంపునకు అన్ని పార్టీలు అంగీకరించాయన్న సింఘ్వీ
- రిజర్వేషన్ 67 శాతానికి చేరిందన్న సీనియర్ అడ్వొకేట్ గోపాల్
- 50 శాతానికి మించవద్దనే తీర్పులున్నాయని వెల్లడి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 16: సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. సర్కారు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను ధర్మాసనం కొట్టిసింది. పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలకు వెళ్లవచ్చని వెల్లడించింది. పిటిషన్ విచారణకు నిరాకరించింది. హైకోర్టులో పెండింగ్ లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని కూడా స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని, మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలని హైకోర్టుకు సూచించింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీలలో ఏదో ఒకరోజు ఈ అంశంపై

..:: మిగతా 2లో

రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట

- 13,340 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం
- ఏపీని సందర్శించడం ఆనందంగా ఉంది
- రాష్ట్రం స్వాభిమాన సంస్కృతికి నిలయం
- 'ఎక్స్' వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ

ప్రతిపక్షం ప్రతినిధి, కర్నూలు

అక్టోబరు 16 : ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు భారీ ఊతం లభించింది. ప్రధాని నరేంద్ర మోడీ

..:: మిగతా 2లో

దండకారణ్యంలో భారీ కుదుపు

మావోయిస్టు కీలక నేత ఆశన్న సరెండర్.. ఆయనతో పాటు169 మంది లొంగుబాటు

- నేడు ముఖ్యమంత్రి సమక్షంలో అధికారిక ప్రకటన
- క్లిష్ట పరిస్థితులలోనే ఈ నిర్ణయమన్న ఆశన్న
- మావోయిస్టులు తుపాకులు వదిలిపెట్టాల్సిందే
- వేరే దారి లేదన్న కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, కరీంనగర్ బ్యూరో

రాయపుర (ఛత్తీస్ గఢ్) అక్టోబర్ 16: చర్చల ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించటంతో మావోయిస్టు అగ్రనేతలు ఒక్కొక్కరు లొంగిపోతున్నారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి 60మంది కేడర్‌తో కలిసి లొంగిపోగా, గురువారం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న అలియాస్ రూపేష్ జనజీవన స్రవంతిలో కలిశారు. ముగ్గురు డివిజన్ కార్యదర్శులు, ఐదుగురు దండకారణ్యం జోనల్ కమిటీ సభ్యులు, 20 మంది డీవీసీ సభ్యులు సహా 169 మంది పోలీసుల ముందు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్ సమక్షంలో జగదల్‌పూర్‌లో శుక్రవారం విషయాన్ని

..:: మిగతా 2లో

మందు మనల్ని మనం రక్షించుకోవాలి: ఆశన్న

నా దారి ప్రజల దారి

- ప్రజలే గురువులు, వారే నిర్దేశకులు
- తెలంగాణ సమాజం కోసమే అడుగులు
- వారికి ఏం కావాలి అన్నదాని మీదనే దృష్టి
- ఆచితూచి అడుగులు వేస్తున్న కల్వకుంట్ల కవిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 16: తన దారి ప్రజల దారి అని కల్వకుంట్ల కవిత డిసైడయ్యారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయ్యాక కవిత దారెటు అని చాలా మంది రకరకాల విశ్లేషణలు చేశారు. కొంతమంది సొంత పార్టీ పెడతారంటూ, మరికొంత మంది కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరతారంటూ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కానీ, కవిత మాత్రం అందరి అంచనాలను తలకిందులు చేస్తూ తన దారి ప్రజల దారి అని స్పష్టం చేశారు. తాను ఏం చేయాలి, తనకు ఏం కావాలన్నది కాకుండా, తెలంగాణ సమాజానికి ఏం కావాలి, వారికి ఏం చేయాలన్న దానిపై ఫోకస్ పెట్టారు. అసలు ప్రజలకు తన అవసరముందా లేదా అనే విషయాన్ని స్వయంగా ప్రజలనే అడిగి తెలుసుకునే యాత్రకు శ్రీకారం చుట్టారు. గతంలో ఎవరూ అనుసరించని ఒక కొత్త పంథాను కవిత ఎంచుకోవటం నిజంగా విశేషం.

తమ అజెండానే ప్రజల అజెండా అని

'సాధారణంగా రాజకీయ నాయకులు తమ అజెండానే ప్రజల అజెండా అని చూపే ప్రయత్నం చేస్తారు. తాము అనుకుంటున్నదే ప్రజలు అనుకుంటున్నారని చెబుతుంటారు. ఆ విధంగానే ముందుకు వెళ్తుంటారు. కానీ, కవితకు ఆ అవసరం లేదు. తన అజెండాను ప్రజల మీద రుద్దే వ్యక్తి కాదు ఆమె. తెలంగాణ సమాజం మీద ప్రేమ, కన్ సర్న్ ఉన్న వ్యక్తి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఘనతను విశ్వవ్యాప్తం చేయాలి. ఇక్కడి అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నదే మొదటి నుంచి ఆమె బలంగా కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ తో ఆమెకు అభిప్రాయ భేదాలు వచ్చాయి. నిజంగా పదవులే కావాలనుకుంటే బీఆర్ఎస్ లో అంతర్గతంగా సామాజిక తెలంగాణ అనే నినాదాన్ని ఆమె వినిపించే వారే కాదు. తెలంగాణ వచ్చాక కూడా అన్ని వర్గాలకు న్యాయం జరగలేదన్న భావన ఆమెకు ఉంది. ఆ వెలితిని తీర్చేందుకు తన వంతు ప్రయత్నం చేసేందుకు ఆమె తన పదవులు, కుటుంబ బంధాలను కూడా వదులుకున్నారు' అని

..:: మిగతా 2లో

మంత్రి కొండా సురేఖకు షాక్

- 'మేడారం' పనులు ఆర్ అండ్ బీకి
- ఆదేశాలు జారీ చేసిన సీఎస్ ఆర్కేఆర్
- తక్షణమే ఫైల్స్ సమర్పించాలని సూచన
- తీవ్రంగా మండిపడిన సురేఖ కూతురు సుస్మిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 16: కాంగ్రెస్ పార్టీలో మేడారం జాతర పనుల చిచ్చు రగులుతూనే ఉంది. తన శాఖలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవసరానికి మించి జోక్యం చేసుకుంటున్నారని, మేడారం అభివృద్ధి పనులను ఆయన కంపెనీకి దక్కేలా చేసుకున్నాడని మంత్రి సురేఖ ఆరోపించిన విషయం తెలిసిందే. పొంగులేటిపై కొండా దంపతులు పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు కూడా చేశారు. మంత్రుల మధ్య వివాదాలకు కారణమంటూ కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్‌ను ప్రభుత్వం ఉన్నఫలంగా తొలగించింది. అతనిని అరెస్టు చేసేందుకు ఏకంగా మంత్రి సురేఖ ఇంటికి అర్ధరాత్రి వేళ పోలీసులను పంపించింది. ఈ వ్యవహారం కొనసాగుతుండగానే దేవాదాయ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి సర్కార్ షాకిచ్చింది. మేడారం అభివృద్ధి పనులను ఆర్ అండ్ బీ శాఖకు అప్పగించింది. తక్షణమే రికార్డులు అప్పగించాలని మంత్రి సురేఖకు చెందిన దేవాదాయ శాఖకు ఆదేశాలు జారీచేసింది. నెల రోజులుగా వరంగల్ కేంద్రంగా జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో కాక పుట్టిస్తున్నాయి. 'మా ఇంటికి మఫ్టీలో పోలీసులు వచ్చిండ్రు. ఎందుకొచ్చిండ్రని అడిగితే సుమంత్‌పై చాలా అభియోగాలున్నయని చెప్పిండ్రు. ఏమేం ఫిర్యాదులున్నాయో మాకు లిస్ట్ ఇవ్వండి అన్నం. ఆయన మా స్టాఫ్ కదా అని అడిగినం. వాళ్లు ఏం చెప్పకుండా వెళ్లిపోయిండ్రు. ప్రభుత్వంలో ఉండి కూడా ఇలాంటి పరిస్థితి ఫేస్ చేస్తున్నందుకు చాలా సిగ్గుగా ఉన్నది. బీసీ లేడీ అని కూడా చూడకుండా ఇలా చేయడం సిగ్గుచేటు. ఓఎస్డీని తొలగించినప్పుడు కనీసం అడగలేదు. అడిగి వాళ్ల ఇజ్జత్ ఎందుకు తీయాలని మేం కూడా అడగలేదు. కానీ ఈ రోజు వాళ్ల ఇజ్జత్‌ను వాళ్లే తీసుకున్నరు' అంటూ మంత్రి సురేఖ కూతురు సుస్మిత ఆగ్రహం వ్యక్తంచేశారు

ట్రంప్ ను చూసి ప్రధానికి భయం

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయబోదని అక్కడి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనకు హామీ ఇచ్చారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో మండిపడింది.

11

మాకు దేశ భద్రత, ప్రయోజనాలే ముఖ్యం

. డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తాజాగా స్పందించింది. దేశ భద్రత, ప్రయోజనాలే తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది. ఇంధన దిగుమతుల విషయంలో తమ విధానాలు పూర్తిగా దేశీయ అవసరాల మేరకే ఉంటాయని పేర్కొంది.

11



2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణే లక్ష్యం

గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ విషయాన్ని గురువారం నాడు అధికారికంగా వెల్లడించారు.

11

పోటీకి దూరంగా ప్రశాంత్ కిశోర్

ఎన్నికల వ్యూహకర్త అయిన పీకే బిహార్‌లో ఇప్పుడు తన పార్టీ గెలుపును మాత్రం అంచనా వేయలేకపోతున్నారు. ఒంటరిగానే అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగిన పీకే, తాను మాత్రం ఎన్నికలలో పోటీ చేయనని ప్రకటించారు.

11